17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 26 జనవరి 2024
పేజీలు : 11

## స్వీప్ కార్యక్రమంలో సత్తా చాటిన
# గ్రామీణ విద్యార్థులు

▶▶ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా ద్వితీయ అవార్డు

▶▶ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 25)ః తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల అవగాహన కోసం నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో మారుమూల గ్రామీణ విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాద్ జేఎన్టీయూ యూనివర్సిటీలోని ఆడిటోరియం హాల్లో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా, చౌడాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతి పొంది రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం విద్యార్థులను గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ అభినందించారు. వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి పార్థసారథి, ఎన్నికల అధికారి వికాస్ రాజు, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమి పోత్రు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ అభినందించారు. ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు, కొత్తపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్బీ స్టేడియంలో బూత్ లెవెల్ లీడర్స్‌కు దిశా నిర్దేశం



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 25); కాంగ్రెస్ పార్టీ బూతులు లెవెల్ ఏజెంట్స్ కు కాంగ్రెస్ ముఖ్య అతిథులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే దిశ నిర్దేశం తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ఎం ఎం సి, బి ఎం సి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బూత్ లెవెల్ లీడర్స్ అందరూ విచ్చేసి సభను దిగ్విజయం చేశారని బి ఎం సి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తో పాటు చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిజాత రెడ్డి మాట్లాడుతూ... ముఖ్య అతిథులు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు, జాతీయ నాయకులు మంత్రులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నటువంటి సమావేశంలో దిశ నిర్దిశం గురించి చక్కగా వివరించారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి, బి ఎం సి యువజన నాయకులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, మహిళలు సోదరులు అనుచరులు, కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25)ః 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం యేన్నేపల్లి చౌరస్తా నుండి కలెక్టరేట్ సముదాయం వరకు అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం నేత్రుత్వంలో కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తో కలిసి జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి అధికారులు, విద్యార్థిని విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. మిగతా 3లో

## ఫర్టిలైజర్ దుకాణాదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### ఆమనగల్ తహసీల్దార్ లలిత





ఆమనగల్లు మేజర్ న్యూస్ జనవరి 25 : ఆమనగల్ మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణదారులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆమనగల్లు తహసిల్దార్ లలిత అన్నారు. గురువారం ఆమనగల్ వ్యవసాయ అధికారిని అరుణకుమారితో కలిసి అగ్రో రైతు సేవ కేంద్రంతో పాటు పలు దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆగ్రో రైతు సేవ కేంద్రంలో ఉన్న రిజిస్టర్ లను గోదాములను స్టాకు నిల్వలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఎవరైనా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు ధరలు అందుబాటులో ఉంచాలని వారు సూచించారు.



# అభాగ్యులకు అండగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**- తన కుమారుడి స్మారకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి కోట్ల రూపాయల సొంతనిధులను సహాయం చేస్తున్న కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్**

**- కాన్గుబావితాండలో నిరుపేద గిరిజన కుటుంబానికి ఇచ్చిన మాటను నిలుపుకొని సొంత ఇంటి కలను సాకారం చేసిన జడ్‌పిటిసి**

**- నిరుపేదలు, ఆపదలో ఉన్నవారిచే కొనియాడబడుతున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 25): మానవసేవే మాధవ సేవ అన్న తలంపుతో తన కుమారుడు జర్పుల రాధాకృష్ణ పేరిట చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి కోట్ల రూపాయల సొంత నిధులను ఆపదలో ఉన్నవారికి, నిరుపేదలకు అందిస్తూ ఆదుకుంటున్నారు కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, తాండాలలో పేదల ఇండ్ల నిర్మాణాలు, అకాల మరణం పొందిన కుటుంబాలకు తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్న ఈయన కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతి పరిధిలోని కాన్గుబావితాండలో సొంత ఇల్లులేని కొర్ర రవి అనే నిరుపేద గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణం చేయిస్తానని గతంలో హామి ఇచ్చారు. ఈ మేరకు అట్టి హామిని నెరవేరుస్తూ ఉప సర్పంచ్ శారద పాండునాయక్ ప్రోత్సాహంతో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ తన ట్రస్ట్ ద్వారా నిర్మించిన కొర్ర రవినాయక్ నూతన ఇంటికి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నిరుపేదలకు ఎల్లవేళలా మా ట్రస్ట్ నుండి సేవలు అందిస్తామని, మండలంలో అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందినవారికి మానవతాధృక్పథంతో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండ నిత్యఅన్నదాన కార్యక్రమం, నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం, యువతకు క్రీడా కిట్లు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వంటి సేవాకార్యక్రమాలు చేపడుతున్నామని దశరథ్‌నాయక్ వివరించారు. ఒక పేదవాడి బాధ పేదొడికే తెలుస్తుందని, నిరుపేద కుటుంబంలో పుట్టి అనేక ఇబ్బందులకు గురైన తాను ఎన్నో ఆటంకాలను అధిగమించి పేదలకు తనవంతుగా తోడ్పాటునివ్వాలన్న సంకల్పంతో చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జగిందని తెలిపారు. రాబోవు కాలంలో పేదవారి శ్రేయస్సు గురించి మరెన్నో కార్య క్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హంస మోత్యానాయక్, ఉపసర్పంచ్ శారదపాండు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పాండు నాయక్, నాయకులు చందర్, రాజు, రవి, కిషన్ నాయక్,తాండవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముట్పూర్ వాసుల మదిలో శ్యామ్‌సుందర్‌గౌడ్

### స్నేహితుడి పేరున స్వచ్ఛంద కార్యక్రమాలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 25 ) : పేదరికం జయించి... ఉన్నత చదువులు చదివి.. ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన అనతి కాలంలోనే అకాల మరణం చెందిన క్రీస్తుశేషులు కే శ్యామ్‌సుందర్ గౌడ్ జనవరి 26న జన్మదిన సందర్భంగా మరోసారి ముట్పూర్ వాసులు తమ మదిలో తలుసుకుని నివాళులు అర్పించెందుకు సిద్ధమవుతున్నారు. ఉపాధ్యాయవృత్తి చేపట్టి మొదట ముట్పూర్, చుక్కమెట్టు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధించిన శ్యామ్‌సుందర్‌గౌడ్‌తో అనుబంధం ఏర్పడిన ముట్పూర్ గ్రామానికి చెందిన పంబల్ల వెంకటయ్య, మిత్రుని అకాల మరణాన్ని ప్రత్యేకంగా గుర్తు చేస్తూ స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఈ ఏడాది సైతమ్ ఆయన జన్మదిన సందర్భంగా పాఠశాలకు మరో మంచి కానుక అందజేసే ప్రయత్నంగా ముందుకు సాగుతున్నారు. ఏమైనా ఉపాధ్యాయ వృత్తికోసం అంకిత భావంతో పనిచేసిన శ్యామ్ సుందర్ గౌడ్‌కు మనమందరం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుదాం

## ప్రతి ఒక్క ఓటరు తన ఓటుతో ప్రతిధ్వనించాలి

### బీజేపీ సీనియర్ నాయకులు పాపయ్యగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 25):ప్రతి ఒక్క ఓటరు తన ఓటుతో ప్రతిధ్వనించాలని బీజేపీ జాతీయ నాయకులు బస్వా పాపయ్య గౌడ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యాధిష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఓ.దేవేందర్ నాయక్‌ల ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం కేంద్రంలోని పోతార్ల బాబయ్య ఫంక్షన్ హాల్ లో బీజేవైఎం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన ఓటర్ల నమో నవ్ మత్ దాత సమ్మేళనంలో ప్రధాని నరేంద్రమోదీ పత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన ఆట్లాడుతూ.. దేశ అభివృద్ధి యువత చెతిలోనే ఉంది అని,యువత ఆశలకు,ఆశయాలకు అనుగుణంగా మోదీ సర్కారు సాగుతుందని వివిధ రంగాలలో అధ్బుతమైన మైలురాళ్ళను అధిగమిస్తూ యువతకు బంగారుభవష్యత్తుకు మోదీ గ్యారంటి నిస్తనన్నరు. ప్రతి ఒక్క ఓటరు తన ఓటుతో ప్రతిధ్వనించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ,జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర దిలీప్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు బోధ యాదగిరి రెడ్డి , సెల్ కన్వీనర్ బుగ్గని భరత్ కుమార్ మండల బీజేవైఎంఅధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ముయ్యడా శివకుమార్ అఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఆర్.డి.ఓ అనంతరెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 25): 18 సంవత్సరాలు నిండిన వారు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డిఓ అనంతరెడ్డి పిలువునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో ఆర్డీవో అనంతరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిఏటా నాలుగుసార్లు ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని అవకాశం కల్పిస్తుందన్నారు, ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు గురవ్వకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఓటర్ల దినోత్సవ సందర్భంగా పలు మండలాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అన్వర్, సీఐ ఆంజనేయులు, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి, ఆర్ఐ కృాఎష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు మృతి





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జనవరి 25): డీసీ ఎం వాహనం మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో తల్లి కొడుకులు అక్కడికక్కడే మృాతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రాయపోల్ రోడ్డు వైట్ గోల్డ్ సమీపంలో డీసీఎం వాహనం మోటార్ సైకిల్ ను ఎదురెదురుగా ఢీకొనడంతో దండుమైలారం గ్రామానికి చెందిన రావుల పార్వతమ్మ (39), కొడుకు రావుల భాను (20) అనే ఇద్దరు తల్లి కొడుకులు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృాఎతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకొని మృాఎతులను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. డీసీఎం డ్రైవర్ పరార్ లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరువుతున్నట్లు సిఐ తెలిపారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో అనాధలకు విశేష అన్నదానం

### కీర్తిశేషులు మర్రి ముత్యం రెడ్డి మర్రి పెంటమ్మ జ్ఞాపకార్థం



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 25); మాతృదేవోభవ అనాధాశ్రమం లో 123 మందికి విశేష అన్నదానం ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో దాదాపు 123 మందికి కీర్తిశేషులు మర్రి పెంటమ్మ ముత్యం రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తో నాదర్గుల్ నివాసులు ది భాగ్యనగర్ సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి సంతోష తోపాటు బంధుమిత్రులతో కలిసి అనాధలకు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్ రెడ్డి మనమరాలు లావణ్య, సుకన్య, సౌజన్య, అర్చన, మౌనిక, కూతుళ్లు అల్లుళ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి నరసింహ రెడ్డి మాట్లాడుతూ...కీర్తిశేషులు మర్రి ముత్యం రెడ్డి మర్రి పెంటమ్మ పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశ్రమం తరఫున భగవంతుని ప్రార్థిస్తున్నట్లు కోరుకున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాలకన్న అన్నదానం మిన్న అన్నారు. మిత్రులకు బంధువులకు మీ పుట్టినరోజు పెళ్లిరోజు మరేదైనా మీ ఇంట్లో శుభకార్యం ఉంటే మాతృదేవోభవ అనాధాశ్రమంలో జరుపుకోవాలని అనాధాశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి కోరారు. అనుకున్న దాతలు ఎవరైనా మానవతా దృక్పథంతో స్పందించి ఆశ్రమంలో 123 మంది అభాగ్యులు అనాధలకు రేషన్ గాని నిత్యావసర సరుకులు గాని మీకు తోచిన విధంగా ఆశ్రమానికి సహాయం చేయాలని మాతృదేవోభవ అనాధాశ్రమ వ్యవస్థాపకులు గిరి పేర్కొన్నారు.



## చింతల నాగేశ్వర్ ముదిరాజ్‌ను సన్మానించిన కర సేవ సంఘం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : అయోధ్య రామ మందిరం కోసం కరసేవ సంఘం నుంచి 1990, 1992 చింతల నాగేశ్వర్ ముదిరాజ్ హైదర్‌షాకోట్ గ్రామం నుంచి వెళ్లారు. ఈ మేరకు కర సేవకుడు నాగేశ్వర్ ముదిరాజ్‌ను పూలపల్లి కృష్ణారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నాడు అయోధ్య రామమందిరం కోసం కరసేవ సంఘం నుంచి 1990, 1992 చింతల నాగేశ్వర్ ముదిరాజ్ హైదర్‌షాకోట్ గ్రామం నుంచి వెళ్లి కరసేవలో పాల్గొన్నారని గుర్తు చేశారు. వాళ్ల కల సాకారం అయినందుకు అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన అయిన సందర్భంగా గ్రామ ప్రజల తరపున సన్మానం చేశార ని వెల్లడించారు. చింతల నాగేశ్వర్ ముదిరాజ్ కర సేవలో పాల్గంటూ తన వృత్తి ధర్మాన్ని నిరంతరం కొనసాగించేవాడని అభినందించారు. ఆయన 1983 లో నుంచి ఆర్ఎస్ఎస్ సంఘంలో పని చేస్తున్నారని అన్నారు.

# నిఖార్సయిన వార్తలతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండడం అద్భుతం : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**- సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25) :సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ను మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి గురువారం మండలం లోని లింగాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో, మహిళా నాయకురాళ్లతో కలిసి మండలంలోని లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చామకుర మల్లారెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక ఎన్నో సంవత్సరాలుగా సంచలనాత్మక కథనాలను ప్రచురిస్తూ సమగ్రంగా వార్తలను ప్రజలకు చేరవేస్తోందని ఆయన తెలిపారు. అసలైన, నిఖార్సయిన వార్తలతో సుదీర్ఘకాల ంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండడం అద్భుతమన్నారు. కోవిడ్, లాక్ డౌన్ సమయ లోనూ కీలకంగా విధులు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన పంథాను కొనసాగిస్తూ ప్రజల్లో చిరకాలంగా నిలిచి పోయిందన్నారు. తొలి తెలుగు పత్రికగా ప్రజల గుండెల్లో నిలిచి, తెలంగాణ సాధన కోసం ప్రజల వెంట ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, జడ్పిటిసి అమ్మగారి శైలజవిజయానంద రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మాజీ జడ్పిటిసి జెకే శైలజహరినాథ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు సద్ది సురేష్ రెడ్డి, రణదీప్ రెడ్డి, డబిల్ పూర్ వైస్ చైర్మన్ గొపని వెంకటేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు వీర్లపల్లి రాజామల్లారెడ్డి, వీర్లపల్లి భాగ్యరెడ్డి, మద్దుల శ్రీనివా స్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, ఎల్లంపేట ఉపసర్పంచ్ గోప గణేష్, ఉప్పరి శ్రీనివాస్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ బైరి లక్ష్మీ సంజీవయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా నాయకురాలు సద్ది రమాదేవి, సద్ది నిషిత రెడ్డి, డబిల్ పూర్ ఎంపీటీసీ దుడ్డు హేమలతఅరుణ్, ఉప సర్పంచ్ ఎర్ర సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వరుణ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సారథి కోదండరాంకు ఎం. ఎల్. సి రావడం అభినందనీయం

### జనసమితి తాండూరు కన్వీనర్ సోమశేఖర్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 25): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సారథి కోదండరాంకు ఎం. ఎల్. సి పదవి రావడం అభినందనీయమని జనసమితి తాండూరు కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. నిరంతరం తెలంగాణ పౌర సమాజాన్ని చైతన్యం గా ఉంచాలని, ఉద్యమ ఆకాంక్షలు నెరవేరెందుకు పాలకులపై ఒత్తిడి పెంచాలని ఎన్నో నిర్బంధాలు, బాధలు ఎదుర్కొని 10ఏళ్ల పాటు నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన మహనీయుడు కోదండరాం సార్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి సేవలు చట్ట సభల్లో ఉంటే మరింత ప్రజలకు ఉపయోగం అవుతాయని ఒక అర్తవంతమైన చర్చ జరిగి పాలనా పరమైన నిర్ణయాల్లో వారి మేధస్సు ఉపయోగపడుతుందని భావించి ఎమ్మెల్సీ రూపంలో గౌరవాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...**




అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వయోవృద్ధ ఓటర్లు, యువ ఓటర్లను ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో భాగంగా యువత పాత్ర ఎంతో ముఖ్యమైందని, ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికల్లో పాల్గొనాలంటే ముందుగా ఓటరుగా నమోదు అయ్యి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరుగా నమోదు చేసుకోవడం చాలా సులభతరం అయ్యిందని ఆన్లైన్లో, మీసేవ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదు చేసుకునేందుకు వీలుగా సమ్మర్ రివిజన్ నిర్వహిస్తూ గ్రామాల్లోని ప్రతి బూత్ స్థాయిలో అధికారులను నియమించి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. కులం, మతం, వర్గాలకు అతీతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బాధ్యతతో తమ ఓటును వినియోగించుకోక పోయినట్లు అయితే భవిష్యత్ తరాలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని దీని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే, పరిపాలించే అర్హత మేరకు ఓటు వేయాలని ఆయన సూచించారు. సమస్యలు పరిష్కరించే ప్రభుత్వాన్ని నిర్దేశించేది తమ ఓటు మాత్రమే అని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.

అనంతరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్. కోటిరెడ్డి మాట్లాడుతూ... అతి పెద్ద ప్రజాస్వామ్యం, లిఖితపూర్వ రాజ్యాంగం మన భారతదేశం అన్నారు. యువత ఓటరు నమోదు చేసుకోవడంతోపాటు ఇంటి చుట్టుపక్కల వారిని ప్రతి ఒక్కరు పదిమంది చొప్పున ప్రభావితం చేసే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నాయకుని ఎంచుకునే విధంగా తమ ఓటు ఉండాలని ఆయన అన్నారు. వంద శాతం ఓటు హక్కును వినియోగించుకునేల కృషి చేయాలని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో నిష్పక్షపాతంగా పనిచేయడం జరిగిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే ఓరవడితో పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, స్వీప్ నోడల్ అధికారి ఎన్. మల్లేశం, జిల్లా అధికారులు, వివిధ కళాశాల, పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 25): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ కొడంగల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ కలిశారు. గురువారం హైదరాబాద్‌లో సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి తన సోదరుడి వివాహానికి రావాలని ఆహ్వాన పత్రిక అందించినట్లు తెలిపారు.



# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి కథనానికి స్పందన

- అక్రమ నిర్మాణాల పనులను నిలిపివేసిన ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి
- అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తాం : బాబు యాదవ్, పూడూర్ గ్రామ సర్పంచ్

**సూర్య ఎఫెక్ట్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :అనుమతులు లేకుండా భారీ స్థాయిలోగోడౌన్ నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అక్రమ నిర్మాణాలపై గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయనే కథనం గురువారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఇదే విషయమై గురువారం మండల పంచాయతీ అధికారి రవి నాయక్, పంచాయతీ కార్యదర్శి మధు, పంచాయతీ సిబ్బంది అక్రమ నిర్మాణాలను పరిశీలించి సంబంధిత అక్రమ నిర్మాణాలకు సంబందించిన ధృవపత్రాలను వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. లేదంటే నోటీసు జారీ చేసి అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామని తెలిపారు.

**అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తాం**
**: బాబు యాదవ్, పూడూర్ గ్రామ సర్పంచ్**



గ్రామంలో గ్రామ పంచాయతీ నుంచి కానీ, హెచ్ఎండీఏ నుంచి కానీ ఎలాంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేస్తాం. గురువారం అక్రమ నిర్మాణాలపై సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి వెంటనే గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది సంబంధిత అక్రమ కట్టడాల వద్దకు వెళ్లి పనులను నిలిపి వేయించాము. అనుమతులు లేని అక్రమ నిర్మాణదారులు సంబంధిత అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

# కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.300 కోట్లతో ప్రతిపాదనలు

**'కడా' ప్రత్యేకాధికారికి నివేదిక అందించిన మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి**



'కడా' ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డికి నివేదిక అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 25): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.300 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ప్రత్యేకాధికారి కుంచారం వెంకట్‌రెడ్డికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురు నాథ్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ ఆర్. జగదీశ్వర్‌రెడ్డి అభివృద్ధి నివేదికలు అందించారు. మున్సిపల్ పరిధిలో క్రీడా ప్రాంగణం, పార్కులు, బస్తీ దవఖానా, స్వాగత తోరణం కమాన్, తాండూర్–కోస్గి రోడ్డు మధ్యలో విద్యుత్ దీపాల ఏర్పాటు, షాదీఖానా నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు తదితర అభివృద్ధి పనుల కోసం రూ.300 కోట్లతో నివేదికలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



## అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 25): ప్రతి ఓటరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ నుండి మహేశ్వరం చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.అంతకు ముందు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటర్ల దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన ,ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూరజ్ కుమార్, ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, తహశీల్దార్ మహమూద్ అలీ,ఎంపీడీవో నర్సింహులు, ఎంఈవో కృష్ణయ్య,సిఐ ముని, ధనంజయ్, శేఖర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐ క్వెస్ట్ ప్రోగ్రామ్



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 25): విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడానికి శ్రీ చైతన్య స్కూల్ మణికొండ మున్సిపల్‌లోని ఐ క్వెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలోని ప్రతిభను బయటకు తీయాలంటే చదువు ఒక్కటే కాదు అనేక రకాల ప్రతిభలకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, చైతన్య విద్యాసంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) :ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం చేవెళ్లలో ర్యాలీ నిర్వహించి సీనియర్ ఓటర్లను సన్మానించారు. 18ఏళ్లుపైబడిన వారంతా ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లో ప్రలోభాలకు లొంగొద్దన్నారు. తహసీల్దార్ కృష్ణ, ఎంఈవో అక్బర్, ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి, ఎస్సై వీరబ్రహ్మం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధికి శుభాకాంక్షల వెల్లువ







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ మేరకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి , టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, నాయకులతో క లిసి డాక్టర్ మల్లురవిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. అదే విధంగా టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి డాక్టర్ మల్లురవిని సత్కరించి ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. అదే విధంగా మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు , మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్ , సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యారా నర్సింహ్మలు డాక్టర్ మల్లురవిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఎన్ని అవరోధాలు, అగచాట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో కాంగ్రెస్ జెండాను వదలని ధీశాలి డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆయనకు ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా అవకాశం దక్కడం పట్ల బడుగు, బలహీనవర్గాల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులంద రు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నట్లు బికెఆర్ వివరించారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ఆమనగల్లు మేజర్ న్యూస్ జనవరి 25 ఓటు వజ్రాయుధం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు అవసరమని తహసీల్దారు సిహెచ్ లలిత చెప్పారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించి మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన వారు ఏటా తమ ఓటు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం విస్తృతవెసులుబాటు కల్పించిందన్నారు. ఇంకా అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేయించుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. దేశాన్ని పాలించే అర్హులైన నాయకులను ఎన్నుకునే శక్తి కేవలం ఓటు తోనే సాధ్యం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, ఎస్సై బలరాం, అంగన్వాడి కార్యకర్తలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లో దేశ భవిష్యత్తు : మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) :దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గుడుపల్లి నితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన ఓటర్ల నమోదన్ మత్ దాత ప్రసారం కార్యక్రమంలో మాజీ ఎంపీ పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు.దేశ అభివృద్ధి యువత చేతిలోనే ఉందని, యువత ఆశయాలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వివిధ రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధించి యువత బంగారు భవిష్యత్తుకు మోదీ గ్యారంటీ ఇస్తున్నారన్నారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ఓటును నోటుకు అమ్ముకోవద్దన్నారు. నూతన ఓటర్లు ఓటు కోసం ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువమోర్చ మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణయాదవ్, శ్రీకాంత్, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, బందారి చంద్రశేఖర్‌రెడ్డి, జైసింహా, యుకులు, విద్యార్థులు, బీజేవైఎం నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 25):జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని గురువారం తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఓటు వజ్రాయుధం...అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసర మన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువ ఎంతో విలువైందన్నారు. అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ ప్రేమ్‌కుమార్,శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 25): మండలంలోని కందుకూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గాదె సత్తయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గురువారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాయికంటి శేఖర్, ఎండి అజీజ్, కొమ్మగళ్ల చెన్నకేశవులు, కె.ప్రవీన్ కుమార్, అశోక్, సుధాకర్, సుభాష్, విష్ణు, చిన్నయ్య, గిరి, ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలి

## రోల్ అబ్జర్వర్ జ్యోతి బుద్ద ప్రకాష్



సమావేశంలో మాట్లాడుతున్న రోల్ అబ్జర్వర్ జ్యోతి బుద్ద ప్రకాష్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25): ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా గుండెకాయ లాంటిదని, బిఎల్ఓలు, బిఎల్ఏల సహకారంతో తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలని రోల్ అబ్జర్వర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలసి ఓటరు జాబితా రూపకల్పన పై అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రాజకీయ నాయకుల సహకారంతో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారి సహకారంతో బియల్ఓ ల ద్వారా పక్కా ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులను సంప్రదించి పేర్లను తొలగించాలని సూచించారు. పక్కా ఓటర్ జాబితా రూపకల్పనకు గాను బిఎల్ఓలు, బిఎల్ఏలు తరచుగా సమావేశాలు నిర్వహించుకొని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి బిఎల్ఓ తన వద్ద ఫామ్ - 6,7,8 అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. బిఎల్ఓ వద్ద ఉన్న ఓటర్ జాబితాలో ప్రతి పేజీపై డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన వారు లేనట్లు ప్రతి పేజీపై సంతకం చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత అందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు అవ్వాలని, అలాగే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రూల్ అబ్జర్వర్ సమావేశంలో పాల్గొన్న అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలతో ఓటర్ జాబితా రూపకల్పనపై ఓటర్ నమోదు, తొలగింపులు, మార్పులు చేరుకులు, సందేహాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఓటర్ నమోదుతో పాటు ఇతర ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నమోదు తో పాటు తొలగింపులు మార్పులు చేర్పులు సక్రమంగా చేపట్టడం జరుగుతుందని వారు ఆయనకు తెలిపారు. జిల్లాలో ఓటరు ప్రక్రియ చాలా బాగుందని అబ్జర్వర్ ప్రశంసించారు. జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ...

తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి, 8న ప్రకటించనున్న సందర్భంగా అవసరమైన మార్పులు చేర్పులు సవరణలు తొలగింపులు అన్నింటిని ఈ మాసంతం వరకు సరి చేసి పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందిస్తామని అన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా వంద శాంతం నమోదు చేయించడం జరుగుతుందన్నారు. గత శాసనసభ ఎన్నికలలో జిల్లాలోని అన్ని కళాశాలల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి దాదాపు అందరూ యువతీ యువకులకు ఓటరుగా నమోదు చేయడం జరిగిందని అన్నారు. సమ్మర్ స్పెషల్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని మాసాంతం వరకు పరిష్కరించి, రాబోవు పార్లమెంట్ ఎన్నికలకు స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించినున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూర్ రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, శ్రీనివాసరావు లతో పాటు నియోజకవర్గాల ఏ ఈ ఆర్ ఓ లు, వివిధ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.



సూర్య దినపత్రిక 2024 సంవత్సరం డైరీని ఆవిష్కరించిన అడ్మిన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నవీన్ రెడ్డి



సూర్య దినపత్రిక 2024వ సంవత్సరం డైరీని ఆవిష్కరించిన మేడ్చల్ సర్కిల్ ఆఫ్ పోలీస్ బి.నర్సింహా రెడ్డి



సూర్య దినపత్రిక 2024 సంవత్సర డైరీని ఆవిష్కరించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సామల వెంకట్ రెడ్డి

# ఓటరే ప్రజాస్వామ్య శక్తి

- జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ
- వృద్ధ ఓటర్లకు సన్మానం




అంబేడ్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 25): ఓటు వజ్ర యుధమని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి తదితరులు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం కొడంగల్ పట్టణంలోని పోస్టాఫిస్ నుంచి వినాయక చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఓటు హక్కును కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో నిజాయితీ, అభివృద్ధికి పాటుపడే వ్యక్తులను ఎన్నుకోవాలన్నా రు. దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి ఓటరుకే ఉందన్నా రు. ఓటు హక్కు మన జన్మ హక్కు అని, ఓటు అమ్ము కుంటే పాలకులకు బానిసలుగా జీవించాల్సిందే నన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో పలువురు వృద్ధ ఓటర్లు, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న యువకులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో



తహసీల్దార్ కార్యాలయంలో వృద్ధ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు

పాండు, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కు మార్‌రెడ్డి, సీఐ రాములు, ఎస్సై భరత్‌రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ సురేశ్, ఆర్‌ఐలు శృతి, రాఘవేందర్, సీనియర్ అసిస్టెంట్ రాంచందర్ రావు, ఎంఈవో రాంరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, అంబేడ్కర్ సంఘం తాలూకా అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కే.దస్తప్ప, జీ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం వంటిది

- సర్పంచ్ లక్ష్మి ఆనంద్
- ముజాహిద్ పూర్‌లో ఘనంగా ఓటర్ల దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న స్థానిక నాయకులు,విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25): ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రా యుధం వంటిదని సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక నాయకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైన ఓటును ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, అలాగే ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2024 సంవత్సరం జనవరి1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు కలిగివుండాలని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి ఎస్ ఆంజనేయులు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాములు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, రాంరెడ్డిపల్లి కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, పటేల్ చెరువు తండా కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు పోమాల అనంతయ్య, గుండా బాలకృష్ణయ్య, స్కూల్ చైర్మన్ తలారి నర్సింలు, స్థానిక నాయకులు బీమ్ భాస్కర్, పులింగ వెంకటేష్, బాలరాజ్, సందని నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి లీడర్స్ సమావేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



సమావేశంలో పాల్గొన్న మండల నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25):

హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర బూతు స్థాయి లీడర్స్ సమావేశంలో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి వాటిలో సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నర్సింలు యాదవ్, గుండా బాలకృష్ణ, జంగయ్య, పులింగ చిన్న వెంకటయ్య, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ చేయడం శుభకరం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25): పవిత్ర పుణ్యక్షేత్రం పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి చుట్టూ గిరి ప్రదక్షణ చేయడం శుభకరం కలుగుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు.

గురువారం కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గిరిప్రదక్షిణను విజయవంతం చేశారు. కర్ర సేవకులకు సన్మానం.. పాంబండ గిరి ప్రదక్షిణ అనంతరం హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్యకు వెళ్లిన కర్ర సేవకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...బాబ్రీ మసీదును కూల్చి రామాలయ నిర్మాణం కోసం వెళ్ళిన కర్ర సేవకులకు ఎన్నో ఏళ్లనాటి కళ అయినా రామాలయ నిర్మాణం జరిగిన తర్వాత వారిని సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



కర్ర సేవకులను సొన్మనిస్తున్న హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

# కేంద్రం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి





ఆమనగల్లుమేజర్ న్యూస్ (జనవరి 25 ) కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం ఆమనగల్లు పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ హాజరై మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడం జరిగిందని అందుకు వ్యతిరేకంగా ఒక్క సంవత్సరం పాటు పెద్ద ఎత్తున రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు నల్ల చట్టాలను రద్దు చేయాలని దీక్షలు, ధర్నాలు చేసినట్లు ఆయన చెప్పారు. దీంతో 700 మంది రైతులు అమరులై ఉవ్వెత్తున జరిగిన7 రైతాంగ పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని పార్లమెంటులో బిల్లు పెడతామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు హామీ అమలు చేయకపోగా డొంక దారిన నల్ల చట్టాలను అమలు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. విద్యుత్ సంస్కరణలు, సహకార వ్యవస్థ, మార్కెటింగ్ వ్యవస్థ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికి పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కుట్రలు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత సంవత్సరం రైతు వ్యవసాయ కార్మిక సంఘాల, వామపక్ష ప్రజా సంఘాలు, ఇతర సంఘాల ఆధ్వర్యంలో జనవరి 26న పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేసినా కేంద్రంలో ఉన్న రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వము ఇప్పటికీ నల్ల చట్టాలను రద్దు చేయలేదని చెప్పారు. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం మతోన్మాద శక్తులతో జతకట్టి మోసం చెయ్యడానికి పెద్ద ఎత్తున కుట్రలు కుతంత్రాలు చేస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయకపోగా నిత్యవసర వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెంచి ప్రజలపై భారాలు మోపు తుందని, రైతులు పండించిన పంటలకు ఇప్పటివరకు మద్దతు ధర ప్రకటించలేదని, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్య చేస్తూ యంత్రాలను ప్రవేశ పెట్టుతున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆయన చెప్పారు. రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి సభ్యులు జంగయ్య సహాయ కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు భాస్కర్ సహాయ కార్యదర్శి ముసలయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య కార్యదర్శి జగన్, మల్లేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుమార్ నాయకులు వెంకటయ్య ఆంజనేయులు శివశంకర్ చెన్నయ్య అరుణ్ కురుమయ్య లాలు బాలు యాదయ్య పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అభివృద్ధి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ःప్రజలందరి సహకారంతో కేసారం గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగలిగామని సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్ అన్నారు. పంచాయతీ నిధులు రూ. 8లక్షలు వెచ్చించి నిర్మించి సీసీ రోడ్లను పంచాయతీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఉపసర్పంచ్ రజిత, గ్రామ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# అమ్మ ఒడి యాప్‌పై శిక్షణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ःగర్భిణీలు, బాలింతలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అమ్మఒడి యాప్‌లో నమోదు చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి డా.దామోదర్ తెలిపారు. అమ్మఒడి యాప్ ఎలా ఉపయోగించాలి..... అందులో సమాచారాన్ని ఎలా పొందుపర్చాలి అన్నదానిపై డివిజన్ పరిధిలోని ఏఎన్‌ఎంలకు గురువారం చేవెళ్లలో శిక్షణ ఇచ్చారు. 38ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలోని 58మంది ఏఎన్‌ఎంలు శిక్షణలో పాల్గొన్నారు. ఇక నుంచి ప్రతి 15రోజులకు ఒకసారి దూరవిద్య, యాప్ ద్వారా శిక్షణ కార్యక్రమం, సమన్వయ సమావేశాలు ఉంటాయని తెలిపారు. అలాగే శిక్షణ పొందిన సిబ్బందికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అందులో అందరూ ఉత్తీర్ణులు కావాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యురాలు వాణి, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, సంతోష, సుదర్శన్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి నుండి ఆర్కపల్లి రహదారికి అనుసంధానంగా గతంలో వాగుపై నిర్మించిన వంతెన ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా మారిన నేపధ్యంలో వాగుపై వంతెన నిర్మాణానికి చొరవచూపాలని ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఆయన వెంటనే సంబంధితశాఖ అధికారులకు ప్రతిపాధనలు సిద్ధం చేసేందుకు ఆదేశాలు జారీచేసినట్లు సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య తెలిపారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు, స్థానికంగా నెలకొన్న సమస్యలను వివరించగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ లక్ష్మయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు చలమల ఇంద్రారెడ్డి, సిరగోని సత్యంయాదవ్, జెల్ల ఆంజనేయులుగౌడ్, జెల్ల శేఖర్‌గౌడ్, కెఎన్ఆర్ యువసేన నాయకులు జెల్ల రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నట్లు సర్పంచ్ వివరించారు.

## అభివృద్ధి పథంలో తుక్కుగూడ మున్సిపాలిటీ

**- ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ - రావిరాల నాలుగో వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ పది లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఛైర్మన్**

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 25): తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి చేయడంగా లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపాలిటీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని రావిరాల నాలుగో వార్డులో కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్‌తో కలసి పది లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ.... మున్సిపాలిటీలోని ప్రతి వార్డు అభివృద్ధి కృషి చేస్తామని అన్నారు.అనంతరం రెండో వార్డులు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ బోద యాదగిరి రెడ్డి, లింగం నరసింహ, గున్నాల రవి, ఉప్పునూతల బాలయ్య , బాబు యాదవ్ , లింగం బిక్షపతి, సుయోధను, అంబోజీ శ్రీకాంత్ యాదవ్, ఉప్పునూతల అనిల్ , పాల్వాయి నవీన్,బుట్టి శివ రాజు గారు కందికంటి శ్రీకాంత్, ఉప్పునూతల సురేష్, స్థానిక మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలి

**– సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్**



కొత్తూర్, మేజర్‌న్యూస్(జనవరి 25): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ కోరారు. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూర్ మండలం ఎస్.బిపల్లి గ్రామపంచాయతితో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## యాచారంలో ఘనంగా ఓటర్ల జాతీయ దినోత్సవం

- **ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోవాలి**
- **పరిపాలన సౌలభ్యం కోసం ఓటు హక్కు చాలా విలువైనది**
- **కొత్త ఓటర్లను ఎన్నికల జాబితాలో చేర్పించాలి**
- **యాచారం తహసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 25): యాచారం మండల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఓటర్ల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అనంతరం యాచారం తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఓటు హక్కు పైన. ప్రజాస్వామ్యం పైన ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లను ఎన్నికల జాబితాలో చేర్పించాలని కోరారు. ఓటు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకోవాలని... తనకు నచ్చని నాయకుని ఓటు ద్వారా గద్దె దించాలన్న ఓటర్లు ముఖ్యమైన పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటు అనేది చాలా విలువైనది. వ్యవస్థను మార్చే శక్తి ఒక ఓటరుకు మాత్రమే ఉన్నది. దీన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఓటు చాలా కీలకమైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి. ఎంపీ ఓ ఉమారాణి. డి టి కీర్తిసాగర్. ఆర్ ఐ రామకృష్ణ. సిబ్బంది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ రహదారిలో వేగనియంత్రికల ఏర్పాటుకై అధికారులకు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండల కేంద్రం నుండి కలకొండకు వెళ్ళే రహదారిలో వేగనియంత్రికలు లేక తరుచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు కలకొండ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతపల్లి బాలరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్లికంటి సైదులు, బిఆర్ఎస్ యూత్‌వింగ్ మండల కోశాధికారి గోరెంట్ల మల్లేష్‌యాదవ్‌లు తెలిపారు. ఈ మేరకు తమ గ్రామ రహదారిలో రోడ్డు ప్రమాదాల నివారణకు వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం పంచాయతి కార్యదర్శి లింగం, ఎంపిడిఓ రాఘవులుతో పాటు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌లకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలరాజుగౌడ్, సైదులు, మల్లేష్‌యాదవ్‌లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అధికారులకు ఇచ్చిన వినతిపత్రాల గురించి వెల్లడించారు. అధికారులకు వినతిపత్రాలు అందజేసినవారిలో కలకొండ బిఆర్ఎస్ నాయకులు డొంకి శ్రీను, పల్లె రాజుగౌడ్, చింతపల్లి వెంకటయ్య గౌడ్, రాములు, దొంకి నవీన్, బూరెల చంద్రయ్య, మేకల సైదులు తదితరులు ఉన్నారు.



# అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయం నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలి

• వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



దోమ మేజర్ న్యూస్ (జనవరి 25): అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా బిల్డింగ్ నిర్మాణం ఢిల్లీలో నిర్మించడానికి ప్రజల నుండి నిధులు సేకరించడానికి నేడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో దిర్సంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి బిల్డింగ్ నిర్మాణ మాస్ ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో నిరంతరం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న శ్రమజీవుల సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని అన్నారు. రెక్కడితే గాని డొక్కాడని శ్రమజీవులు, ఎలాంటి ఆస్తుపాస్తులు లేని శ్రమజీవులు, శ్రమనే వీరి ఆస్తి, సమాజంలో వీరి సంఖ్య ఎక్కువ వీరు దళితులు,గిరిజనులు, బలహీన వర్గాలు మైనార్టీలు, మహిళలు వీరి ఓట్ల పైనే ఆధారపడి పాలకవర్గాలు రాజకీయాలు నడుపుతుంటారు.

ప్రశ్నించని మట్టి మనుషులు భూమికి, విద్యా–వైద్యం సంపదకు దూరం చేసి సంక్షేమ పథకాలపై ఆధారపడి జీవించే పరాన్న జీవులుగా పాలకులు వీరిని ఉంచుతారు. ఇలాంటి మట్టి మనుషుల, శ్రమజీవుల మౌలిక హక్కుల కోసం నిరంతరంగా తప్పించి పనిచేస్తున్న సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం అలాంటి సంఘం అలిండియా కార్యాలయం నిర్మాణంకు ప్రజలు శ్రమజీవులు అందరూ చేదోడువాదోడుగా నిలిచి చెయ్యి చెయ్యి కలిపి ఆర్థికంగా సహకరించి కార్యాలయ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని సంఘం విజ్ఞప్తి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య. మండల అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య రఘురాం, సత్యయ్య, మహిపాల్ రెడ్డి,చెన్నారెడ్డి, మొగులయ్య,శేఖర్, కృష్ణ, సాయిబాబు, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పూర్తి కాలం సంతృప్తి నిచ్చింది

## పంచాయతీ సాధారణ సమావేశంలో సర్పంచ్ కె. రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రాజిరెడ్డి.

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 25): పంచాయతీకి రావాల్సిన పలు గ్రాంట్స్ పూర్తి స్థాయిలో అందక పోయిన పాలనా పరంగా ఎలాంటి చిన్న సమస్యలు కూడా తలెత్త కుండ ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి అన్నారు గురువారం గ్రామంచాయతీ నేల వారి సాధారణ సమావేశంలో బాగంగా తన అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలకవర్గం తో కలిసి గ్రామ అభివృద్ధి రోజు వారిగా ప్రజలకు అందించే సేవల పై చర్చించారు. ఈ సందర్బంగా ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యా గౌడ్,లతో పాటూ పలువురు సభ్యులు అయా వార్డుల్లో మిగిలిపోయిన పనులకు సంబందించి ప్రతిపాదించారు ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్బంగా పాలక వర్గం కు ప్రత్యేక వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించడం తో సమయం చూసి నిర్ణయించండి అని సర్పంచ్ కె రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్‌కుకి సూచించారు రోజు గ్రామ ప్రజలకు సరి పడ తాగు నీరు చౌరస్తాల్లో హైమస్ లైటిస్ గ్రామం అంత విధీదీపాలు ఏర్పాటు చేసి వాటి స్థానాల్లో కొత్తయి ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయడం చెత్త సేకరణ మురుగు కాల్వల నిర్వహణ వంటి పనులు సకాలంలో జరగడం వంటి పనులు చేపట్టడంలో శ్రద్ద తీసుకొనిఅందరి సహకారంతో పని చేసాము అని సర్పంచ్ కె.రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్ నగరంలో బూత్ లెవెల్ ఏజెంట్ సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 25): హైదరాబాద్ నగరంలో జరిగిన కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి మండల నాయకులు తరలి వెళ్లారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యాచరణపై సమావేశంలో చర్చించినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తాండూరు నుండి పాదయాత్ర చేస్తున్న ఆవుటి శ్రీశైలంకు సంఘీభావం ప్రకటించి న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానంతో పాటు నామినేటెడ్ పోస్టులు, ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరు తూ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీశైలం తాండూరు నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్నాడు. ఈ క్రమంలో చేవెళ్ల సమీపంలో శ్రీశైలం పాదయాత్రకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారు లకు తగిన న్యాయం జరగలేదనికాంగ్రెస్ ప్రభుత్వం తమకు తగిన న్యాయం చేస్తు ందనే నమ్మకం ఉందన్నారు. ఈ సమావేశానికి,యాలాల మండలంలోని వివిధ గ్రామల ముఖ్య నాయకులు తరలి వెళ్ళిన వారిలో కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్, దేవనూర్ నరేందర్, మైనద్దీన్, నాగయ్య శేఖర్, అహ్మద్, చందు తదితరులు ఉన్నారు.



# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

## – ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



బేకరిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : ప్రజల అవసరతలకు అనుగు ణంగా యువత స్వాయం ఉపాధి రంగాలలో రాణించాలని మాజీ మంత్రి, మేడ్చ ల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని కొర్రెముల రోడ్డులో మోర శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సన్నీ సైడ్ బేకరినీ గురువారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వ్యాపారంలో దినదిన అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, చౌదరిగూడ సర్పంచ్ భైరు రమాదేవి రాములు గౌడ్, ఎంపీటీసీ పులకంటి భాస్కర్ రెడ్డి, కొర్రెముల సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ కుర్రి మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, వెంకట సాయి నగర్ ఏకో ఫ్రెండ్లీ టౌన్‌షిప్ ఫేస్ వన్ కాలనీ అధ్యక్షుడు గుర్రాల పార్థివ రెడ్డి, వార్డు సభ్యులు మంద స్వామి, మంచాల సుధాకర్, నాయకులు భైరు రాములు గౌడ్, బండ్లగూడ నగేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, పాలడుగు సందీప్ రెడ్డి, ఎనుతుల నాగేష్, ఆజ్మీర్ మాల్యా, నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ ద్వారా పోయిన ఫోన్‌లు రికవరీ




ఫోన్‌లను అందజేస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్.

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 25): బషీరాబాద్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో గురువారం నాడు బషీరాబాద్ మండల పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్ఫోన్లను ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ సి.ఈ.ఐ.ఆర్ అప్లికేషన్ ద్వారా పట్టుకొని సంబంధిత వ్యక్తులకు అందించారు. గంగారం గ్రామానికి చెందిన రంగారెడ్డి, మొబైల్ ఫోన్, దామరచెడు గ్రామానికి చెందిన వడ్ల అనిల్ మొబైల్ ఫోను, జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల బాలు మొబైల్ ఫోనులు గతంలో వారు వివిధ సమయాలలో వేరువేరు ప్రదేశాలలో ఫోన్‌లను పోగొట్టుకున్నారు. ఈ వీరు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ఉపయోగించి అట్టి ఫోన్లను రికవరి చేసి వ్యక్తులకు అందించారు. బషీరాబాద్ మండల ప్రజలు ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నచో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైంది

## కేవీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్



అవగాహన కల్పిస్తున్న దేవి కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25): ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్క ఓటరు దానిపైన అవగాహన కలిగి ఉండాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య రాజ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు మన ప్రాథమిక హక్కు

## దోమ ఉప తహసీల్దార్ నర్సిములు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 25): ఓటు మన ప్రాథమిక హక్కు అని దోమ మండలఉప తహసీల్దార్ నర్సిములు ఒక ప్రకటనలో అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీనియర్ ఓటర్లకు షాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మనకిచ్చిన వజ్రాయుధమని,ఓటు నమోదు చేసుకోని ఓటు వేయడం మనందరి నైతిక బాధ్యతని,ఓటు హక్కును సంక్రమంగా వినియోగించుకుని దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుదర్శన్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, ఉపాధ్యాయులు, అ ంగన్ వాడి టీచర్స్, ఓటర్లు, విద్యార్థులు, తహసీల్దార్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం వయోజనులైన ప్రతి పౌరుడికి ఓటు అనే ఆయుధాన్ని నిజాయితీగా వినియోగించాలి

**– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా మన భారత రాజ్యంగం వయోజనులైన ప్రతి పౌరులకు ఓటు హక్కు కల్పించిందని, దాని సక్రమంగా వినియోగించుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో మున్సిపాలిటీ కమిషనర్ వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం సిబ్బందికి అవగహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా ఓటు వేసినప్పుడే నిజాయితీ గల పాలకుని ఎన్నుకోగలమని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నామోదు చేసుకోవాలని, బాధ్యతగా ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లవెల్లి శేఖర్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకలిదాని గుట్టతాండ జి.పిలో దొంగలు పడ్డారు

- గ్రామపంచాయతి కార్యాలయ తలుపులు, కార్యాలయంలోని బిరువా ధ్వంసం
- నందిగామ పోలీసులకు ఫిర్యాదుచేసిన గ్రామ కార్యదర్శి శ్రీనివాసచారి



గుర్తుతెలియని దొంగల చేతిలో ధ్వంసమైన గ్రామపంచాయతి బీరువా

నందిగామ, మేజర్ న్యూస్ (జనవరి 25):నందిగామ మండలం చాకలిదానిగుట్ట తాండ గ్రామపంచాయతి కార్యాలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి కార్యాలయంలోని బిరువాను ధ్వంసం చేసినట్లు గ్రామ కార్యదర్శి శ్రీనివాసచారి తెలిపారు. ఈ మేరకు గురువారం గ్రామపంచాయతి కార్యాలయ తలుపులు ధ్వంసం చేసివుండడాన్ని గమనించిన తనకు సమాచారం ఇవ్వడంతో వెంటనే చాకలిదానిగుట్ట తాండకు చేరుకొని పరిశీలించగా గుర్తుతెలియని దొంగలు గ్రామపంచాయతి కార్యాలయ తలుపులు ధ్వంసం చేసి కార్యాలయంలోకి చొరబడ డంతో పాటు కార్యాలయంలోని బీరువాను ధ్వంసం చేసినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు పంచాయతి కార్యాలయంలో చోటుచేసుకున్న ఈ ఘటనను మండల పరిషత్ అధికారులకు సమాచారం ఇచ్చి నందిగామ పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు గ్రామ కార్యదర్శి వెల్లడించారు.

# గంజాయి స్వాధీనం

## ఇద్దరు నిందితుల రిమాండ్



ఘట్‌కేసర్ ఎక్సైజ్ కార్యాలయంలో గంజయి అమ్ముతున్న ఇద్దరు నిందితులను చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : జల్సాలకు అలవాటు పడి గుట్టు చప్పుడు గాకుండా గంజాయి అమ్ముతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 5లక్షల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బోడుప్పల్ కార్పోరేషన్ బొల్లిగూడలో నివాసం ఉంటున్న బంగారి ఆగయ్య కుమారుడు సాయికుమార్(19), నాగారం మున్సిపాలిటీ ఎస్వీనగర్‌కు చెందిన కర్రి సత్యారావు కుమారుడు శివాజీ(23)లు గుట్ట చప్పుడు గాకుండా గంజాయి అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారంలో బొల్లిగూడలోని సాయికుమార్ ఇంట్లో తనిఖీ చేయగా 2కిలోల గంజాయి లభించింది. బయట పార్కు చేసి ఉన్న హోండా యాక్టివా వాహనంలో తనికీ చేయగా మరో 1కిలో ఎండు గంజాయి లభించింది. ఇద్దరు నింధితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించటంతో పాటు వారి వద్ద నుండి రూ. 5లక్షల విలువ గల 3కిలోల ఎండు గంజాయి, ఓ ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎక్సైజ్ పోలసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పురుషోత్తం రెడ్డి, శ్రావణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్

- ఇక్కడి సిఐ రాజేందర్ రెడ్డి ఐజి అఫీస్‌కు బదిలీ
- ప్రజల మన్నలను పొందిన రాజేందర్ రెడ్డి




తాండూరు మేజర్ న్యూస్(జనవరి 25): వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ స్టేషన్ హౌస్ అఫిసర్ (సిఐ) గా కొత్తగా గురువారం నాడు సంతోష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు ఇంత వరకు సంతోష్ కుమార్ ఐజి కార్యాలయంలో పనిచేస్తూ ఇక్కడకు వచ్చాను ఇంతవరకు ఇక్కడ పనిచేసిన రాజేందర్ రెడ్డి ఐజి అఫీస్‌కు బదిలీ అయ్యారు రాజేందర్ రెడ్డి ఇక్కడ దాదాపుగా రెండు ఏళ్ల తొమ్మిది నెలల పాటు పని చేశారు రాజేందర్ రెడ్డి అందరితో కలిసి మెలసి ఉంటూ శాంతి భద్రతలు కాపాడడంలో ముందంజలో ఉండే వారు శాంతి భద్రతలు కాపాడ డంలో ప్రతి ఒక్కరూ తమకు సహకరించారని అందుకు గాను ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్ మాట్లాడు తూ శాంతి భద్రతల పరి రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని ఆయన అన్నారు.

# రూ.4 లక్షలు ఎల్‌వోసి అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 25): అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆపన్న హస్తం అందించారు. కందుకూరు మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వెంటనే సబితారెడ్డిని సంప్రదించడంతో సీఎంఆర్ఎఫ్ నుండి రూ. 4 లక్షల ఎల్‌వోసి ( లెటర్ ఆఫ్ క్రెడిట్)ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సబితారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎడ్ల మహేష్, ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ బెస్ట్ డిఎం, హెచ్ఒ అవార్డు అందుకున్న పాల్వాన్ కుమార్



ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అవార్డు అందుకున్న వికారాబాద్ డిఎం అండ్ హెచ్ఒ పాల్వాన్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి 25): రాష్ట్రస్థాయిలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా వికారాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ డిఎం అండ్ హెచ్ఒ పాల్వాన్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో తనకు మొదటి ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన విధులను ఇంకా సమర్ధవంతంగా నిర్వహించడానికి ఈ అవార్డు ఎంతోగానో తోడ్పడుతుందన్నారు. ఈ అవార్డు రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్మన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 29న ఉప సర్పంచ్‌ల సమావేశం



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25): వికారాబాద్ జిల్లా పరిగిలో ఈ నెల 29న ఎంపిడిఓ ఆఫీస్ దగ్గర వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు భేరి రాం చందర్ యాదవ్ మరియూ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్‌లందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, సత్తయ్య, ప్రభూ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో కృషి :కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో చేపట్టిన డ్రైనేజీ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ నర్సారెడ్డి కాలనీ, డాక్టర్స్ కాలనీలో డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి కాలనీ, డాక్టర్స్ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ కాంగ్రెస్ పూర్తిస్థాయి కార్యవర్గం నియామకం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 25):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కమిటీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమించారు. ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ నియామక ఉత్తరువు గురువారం జారీ చేశారు. అధ్యక్షుడిగా మామిండ్ల ముత్యాలు యాదవ్‌ను గతంలోనే నియమించగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ మచ్చెందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోరుబోతు నాగరాజు ముదిరాజ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, ఎస్. కే వాజిద్,ప్రధాన కార్యదర్శిగా బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కోశాధికారిగా పి. శశిధరన్ సహాయ కార్యదర్శులుగా మన్నె సత్తిరెడ్డి, తోకరాజు, ఇరిటం శ్రీనివాస్, మామిళ్ల మహేష్, సామల శ్రీనివాస్, తన్నీరు హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ గాతోక మల్లేష్, ఎస్. భాను గౌడ్, ఎస్.కె జమీర్, కే. బాబురావు, ఎస్. ప్రసాద్, సలహాదారులుగా కొంతం రామ్ రెడ్డి, కేశవపట్నం ఆంజనేయులు, కొంతం బాల్ రెడ్డి, సగ్గు శ్రీనివాస్, రాజు, జి. సంజీవరెడ్డి, ఎంఏ. రెహమాన్, అనుబంధ విభాగాలైన బీసీ సెల్ అధ్యక్షులుగా వీరేందర్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మోత్కుపల్లి శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఫారుక్, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా సురేష్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో...
## గణతంత్ర వేడుకకు ఏర్పాట్లు పూర్తి

- విద్యుత్ దీపాలతో కలెక్టరేట్ అలంకరణ
- ప్రత్యేక వేదిక, షామియానాల ఏర్పాట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన ఏవో రామ్మోహన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి,25): మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం జరగనున్న గణతంత్ర దినోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. అందులో భాగంగా, కలెక్టరేట్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ ను చదును చేసి, జెండా ఆవిష్కరణ ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. వేదిక ముందు జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు గద్దెను నిర్మించారు. అలాగే వేదికకు ఇరువైపులా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రతి నిధులు ఆసీనులయ్యేలా షామియానాలు, కుర్చీలు వేశారు. అదేవిధంగా వేదికను మూడు రంగులతో అలంకరించి, చూడ ముచ్చటగా తీర్చిదిద్దారు.ఈ ఏర్పాట్లను కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, సంబందిత జిల్లా అధికారులు పరిశీలించారు.

## పంట కాలువల నిర్వహణకు సిబ్బందిని కేటాయించండి...గుర్క కుమార్



శామీర్పేట, మేజర్ న్యూస్ (జనవరి 25): శామీర్పేట్ మండలం, అలియాబాద్ గ్రామ పరిధిలో గల పంట కాలువల నిర్వహణ కొరకు సిబ్బందిని కేటాయించగలరని అలియాబాద్ గ్రామ సర్పంచ్ గురక కుమార్ యాదవ్, వార్డ్ మెంబర్లు శామీర్పేట తహసిల్దార్ సత్యనారా యణను కోరడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లా డుతూ... అలియాబాద్ గ్రామ పరిధిలో గల రెండు పంట కాలువలు నిర్వహణ కొరకు ఇద్దరు సిబ్బంది అవసరమని తెలిపారు. ఇట్టి కాలువలు శామీర్ పేట్ చెరువు నుండి అలియాబాద్, జగ్గంగూడ గ్రామములకు చెందిన రైతులకు చాల ఉపయోగం అవుతుందన్నారు.



బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షులు రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 25)׃

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వీరాభిమానులు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 25)׃ బషీరాబాద్ మండల కేంద్రంలో తాండూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయం నారాయణరావు 74వ పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో అభిమానులు శ్రేయోభిలాషులు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పుట్టినరోజు సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దవత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 25): జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో గురువారం తహసీల్దార్ వెంకటేశ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్‌లు, యువకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో ఓటు ప్రాముఖ్యతపై తహసీల్దార్ వెంకటేశ్ వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటు వజ్రయుధం లాంటిందని, ఎన్నికల్లో నీతి, నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు.

## ఘనంగా ఓటరు జాతీయ దినోత్సవం

- ఓటు హక్కు అందరూ సద్వినియోగ పరచుకోవాలి
- మోమిన్ పెట్ తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 25)׃ సమాజ నిర్మాణానికి బలమైన పునాది ఓటు హక్కు అని మోమిన్ పెట్ తహసిల్దార్ ఆర్ మనోహా ర్ చక్రవర్తి అన్నారు గురువారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలొ ముగ్గులు వేసి 14 వజాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ... ఓటు ఓ శక్తి సమ సమాజ నిర్మాణానికి సంబంధించె బ్రహ్మస్త్రమని దీని అందరు సద్విని పరచుకోవాలని రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఓటు సామాన్య మానవుని వద్ద ఉన్న పా శుపాత స్త్ర మని అభివర్ణించారు. ముఖ్యంగా యువత సమర్థవంతమైన నాయకుని ఎన్నుకున్నందుకు వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్తు పరిరక్షించడంతో ఓటు కీలకమని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల వేళల్లో నిర్భయంగా తమ ఓటును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు రెవెన్యూ సిబ్బంది నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంకు తరలిన మండల కాంగ్రెస్ నేతలు



సభకు తరలిన మండల కాంగ్రెస్ నేతలు.

కీసర,మేజర్ న్యూస్: ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ మీటింగ్ కు కీసర మండల కాంగ్రెస్ నేతలు పెద్దయెతున్న తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు గురువారం వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వైభవం వస్తుందని ఆకాంక్షించారు. సభకి వెళ్లినవారిలో కీసర మండల్ యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ కందాడి శివరాం రెడ్డి, కీసర మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దం మల్లేష్, కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, జనరల్ సెక్రెటరీ కందాడి సతి రెడ్డి, పోచబోయిన రాజు యాదవ్, వరుణ్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, చెర్లపల్లి కృష్ణ రెడ్డి, వెంకట్ చారి, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామపంచాయతీకి సొంత భవనాలు ఉండాలి
### ఎమ్మెల్యే మల్లారెడ్డి



కీసర,మేజర్ న్యూస్ (జనవరి ,25): గ్రామపంచాయతీలకు స్వంత భవనాలు ఉండాలని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కీసర మండల పరిధిలోని యాద్గర్ పల్లి గ్రామములో గురువారం నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ ఇందిర లక్ష్మీ నారాయణ, యాద్గర్ పల్లి సర్పంచ్ పుట్ట రాజు, ఉప సర్పంచ్ తర్రె మల్లేష్, ఎంపీటీసీ జూపల్లి వెంకటేష్ ,గ్రామ కార్యదర్శి సుదర్శన్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ బి.నర్సింహా రెడ్డి

- సాటి తెలుగు పాఠకుడిగా సూర్య దినపత్రిక తనకు చాలా ఇష్టం : సీఐ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25) :సూర్య దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తుందని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నర్సింహా రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా తెలుగు పత్రికా రంగంలో సూర్య దినపత్రిక అందిస్తున్న కథనాలు సాటి తెలుగు పాఠకుడిగా తనకు చాలా ఇష్టమని, మున్ముందు కూడా పత్రిక మరింత అభివృద్ధి చెందాలి అని కోరారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బందోబస్తుకు విచ్చేసిన మేడ్చల్ పోలీసులు సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహా గౌడ్, ఎస్ఐ లావణ్య గౌడ్, హెడ్ కానిస్టేబుల్ మహేష్‌తో పాటు మహిళా సిబ్బంది రాజేశ్వరి, హేమలు ఉన్నారు.

# చింతపట్లలో సినిమా షుటింగుల సందడి

- గయ్యాళి అత్త.. గడసరి అల్లుడు సినిమా
- తల్లి, కూతురు మధ్య సన్నివేశం
- ప్రొడ్యూసర్ కలకొండ



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 25) మండల పరిధిలో చింతపట్ల సమీపంలో సాగర్ హైవే రోడ్డు ప్రక్కన ఓ రైతు (జగన్) బావి దగ్గర కలకొండ క్రియేషన్స్ బ్యానర్ లో సినిమా షూటింగు గురువారం నాడు జరుపుకున్నారు. అనంతరం సినిమా పేరు గయ్యాళి అత్త.. గడసరి అల్లుడు. కూతురు మీద ఉన్న ప్రేమతో తల్లి అల్లుని దూషించుట. హీరోను. హీరోయిన్ గాఢంగా ప్రేమించుకుంటారు. పెళ్లి కూడా చేసుకుంటారు. తల్లికి ఇష్టముండదు. అయినా కూతురు మీద ప్రేమతో అల్లుడు పై తన అహంకారాన్ని చూపెట్టి.. చివరికి అల్లుడే అత్తను అహంకారాన్ని అణిచివేస్తాడన్నది ఈ సినిమా యొక్క సారాంశం. ప్రొడ్యూసర్ కలకొండ విలేకరితో తెలిపారు. కానీ కూతురు పెళ్లి అయిన మూడు నెలలకే గర్భం దాల్చడం తల్లికి ఇష్టముండదని తెలిపారు. అత్త అహంకారానికి కూతురు కావురంలో చిచ్చు పెడుతున్న సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఏది ఏమైనా హైదరాబాదుకు దగ్గరగా ఉన్న సాగర్ హైవేకు చింతపట్ల గ్రామం ఉండడం వలన



సీతారామచంద్ర స్వామి గుట్ట. కొండలు. వెంచర్లు. పచ్చదనం . ఉండడం వలన యూట్యూబ్ ఛానల్ సినిమాలు ఆసక్తికరంగా షూటింగులు తీయడం వల్ల చుట్టుముట్టు గ్రామ ప్రజలందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇలాంటి చిన్నచిన్న సన్నివేశాలతో. పెద్ద సినిమాలో షూటింగులు జరగాలని గ్రామాలు అభివృాఎద్ధి భూములకు ధరలు పెరిగి రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగాలని రైతులు బాగుండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. ఈ షూటింగులో హీరో రాజు. హీరోయిన్ స్వాతి. అనంతలక్ష్మి. సన. కెమెరా మాన్ శ్రీధర్. ఎడిటర్ శ్రీనివాస్. ప్రొడక్షన్ మేనేజర్ సైదులు. తెలంగాణ న్యూస్ ఛానల్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్ లీడర్స్ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 25): గురువారం ఎల్బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ లో పాల్గొన్న మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గోల్లూరి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ఇంచార్జ్ దీపా దాస్ మున్సి, తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిభిరానికి తరలివెళ్లిన బీజేఎంపీ కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిభిరానికి కమిటీ సభ్యులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ సాధించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు నవీన్‌కుమార్, అంకం శ్రీనివాస్,తలారి ప్రేమ్‌కుమార్, భోగాల శ్రీనివాస్, గంగాని హరికృష్ణ, కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా తయ్యాబ్ దయాని,షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి25):జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లుగా తాయ్యాబ్ దయాని, షేక్ జహంగీర్ నియమితులయ్యారు. మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి వారికి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా కేఎల్ఆర్ సూచించారు.నియామక పత్రం అందుకున్న షేక్ జహంగీర్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని,కాంగ్రెస్ పార్టీకి తగిన గుర్తింపు తెస్తానని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, కెఎల్ఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ గ్రామం అయోధ్య శ్రీ రామచంద్రమూర్తిని దర్శించుకోవడానికి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కుమారుడు జగదీష్ యాదవ్, ఇతర బంధుమిత్రులు తరలివెళ్లారు. ఈ మేరకు యాత్రను కార్పొరేటర్ జెండాను ఊపి ప్రారంభించారు.

## విద్యార్థిని అధృశ్యం - కేసు నమోదు



కడ్తాల్, మేజర్ న్యూస్ ( జనవరి 25): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో 19యేండ్ల విద్యార్థినీ అధృాఎశ్యానికి గురైనట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు.వివరాలు ఆయన కథనం మేరకు మక్తమాదారం గ్రామానికి చెందిన స్వర్ణకంటి భావమ్మ , నర్సింహ్మా దంపతుల కుమార్తె స్వర్ణకంటి కళ్యాణి (19) అనే విద్యార్థినీ ఈనెల 11రోజున ఉదయం 9 గంటలకు ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయినది, ఆమె కుటుంబీకులు చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో, తెలిసిన వారి వద్ద వెతికినా కళ్యాణి ఆచూకీ లభించకపోవడంతో గురువారం కళ్యాణి తల్లి బావమ్మ కడ్తాల్ పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు విద్యార్థినీ అధృాఎశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి25): యువతి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ రాయల్ కాలనీకి చెందిన సితార బేగం రోహింగ్యా ముస్లిం. ఆమె మొదటి భర్త 12 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. ఆమె మొదటి భర్త ద్వారా ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు సంతానం ఉన్నారు. ఆమె చిన్న కుమార్తె నూర్ కాయస్ 18 సంవత్సరాలు, ఈనెల 16 న ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. ఈ విషయంపై తన తల్లి సితార బేగం చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని సితార బేగం బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని ఎస్ఐ కే.సైదులు దర్యాప్తు చేపట్టారు.

## ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి25):ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం అయిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలానికి చెందిన గుమ్మ కొండ యాదయ్య 14 సంవత్సరాల క్రితం గుమ్మకొండ పద్మతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. ఐదేళ్ల క్రితం అతని కుటుంబ సభ్యులు బతుకుతెరువు కోసం తుక్కుగూడకు వచ్చి ఓ హోటల్లో పనిచేస్తున్నారు. ఈనెల 20న ఉదయం 8 గంటలకు యాదయ్యకు అతని భార్యకు మధ్య గొడవ జరిగింది. అదే రోజు ఉదయం 9 గంటలకు యాదయ్య తన విధుల కోసం పనికి వెళ్లి రాత్రి 11:00గంటలకు ఇంటికి వచ్చి చూడగా, అతని భార్య పద్మ, ముగ్గురు పిల్లలు చరణ్ వయస్సు 13 సంవత్సరాలు, జయలక్ష్మి వయస్సు 11 సంవత్సరాలు, మానస నాలుగు సంవత్సరాలు, ఇంట్లో కనిపించలేదు. అతని భార్యకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. అతని భార్య పిల్లల గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు యాదయ్య ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అయోధ్య ఆలయానికి ఇటుక పెట్టిన అదృష్టవంతులు కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 25); అయోధ్య రామాలయంలో కర సేవలు అక్రమ కట్టడాన్ని తొలగించి ఆనాడు నిర్మించిన ఆలయానికి మొదట ఇటుకను డాక్టర్ అంబేద్కర్ ముని మనవడు ప్రకాష్ అంబేద్కర్ పెడితే నాలుగో ఇటుక పెట్టిన ఘనత బాలాపూర్ నివాసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి కి దక్కుతుంది. ఈ నేపథ్యంలో పాత పట్టణంలోని అలియాబాద్ సనాతన ధర్మ సంస్థ ఆధ్వర్యంలో అయోధ్య కర సేవలో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ లోని మహలీబా జైల్లో 13 రోజులు గడిపిన తర్వాత 1992లో తిరిగి రెండోసారి కర సేవలో పాల్గొని నాలుగో ఇటుక పెట్టిన అదృష్టవంతులు కొలన్ శంకర్ రెడ్డి అని సనాతన ధర్మ సంస్థ వారు అన్నారు. ఈ సందర్భంగా పలువురు కొలన్ శంకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సమస్త పెద్దలు నరేష్ యాదవ్ రామ్ రెడ్డి, రఘునందన్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

